
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 05 అక్టోబరు , 2025 | పేజీలు : 06


## సమాజానికి ఆదర్శంగా నిలవాలి

### మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రానికి చెందిన యాతాకుల అక్షర వైద్య విద్యలో ప్రతిష్ఠాత్మకమైన ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయమని, అక్షర సమాజానికి ఆదర్శంగా నిలువాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అక్షరను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఊరికి పేరు తీసుకురావాలని, నిరుపేదలకు సేవ చేసి సమాజానికి ఆదర్శంగా నిలువాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అక్షరను అభినందించారు.

# దామోదర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

### రాజకీయాలు, ప్రజాజీవితంలో ఆయనకు ప్రత్యేక స్థానం...

### మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (దామన్న) ఆశయ సాధనకు కృషి చేస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించి అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజకీయాలు, ప్రజాజీవితంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ జెండాను తుంగతుర్తి గడ్డపై రెపరెపలాడించిన ఘనత ఆయనదని అన్నారు. తన స్వంత ఆస్తులు కర్పూరంలా కరిగిపోయినా క్యాడర్‌ను, లీడర్లను కాపాడాడని కొనియాడారు. 1994లో ఆయన తనకు అందించిన చేయూత ఎప్పటికి మరువలేనని చెప్పారు. ఆయన ఆశయ సాధన అవిరల కృషిని తాను ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. వ్యాపార దృక్పదంలో రాజకీయాలు నెరువుతున్న ఈ రోజుల్లో పార్టీని కాపాడుకునేందుకు ఆయన చేసిన కృషి మరెవరూ చేయలేదన్నారు. తాను తొలిసారిగా 1994లో శాసనసభ్యునిగా ఓటమి చవిచూసిన నాడు ఆనాటి తెలుగుదేశంతోపాటు ఇతర పార్టీలు కోదాడ నియోజక వర్గంలో హింసాత్మక సంఘటనలతో పెట్రేగిపోతున్న తరుణంలో దామన్న అందించిన చేయూత ఇప్పటికి మర్చిపోలేదన్నారు. అటువంటి మహానేత మన నుండి నిష్క్రమించడం జీర్ణించుకోలేక పోతున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చూకూర్చాలని ప్రార్థిస్తూనే తన ఆశయాలను ముందుకు తీసుకపోయేందుకు సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు, లోక్‌సభ సభ్యులు, పార్టీ యంత్రాంగం కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## దామోదర్‌రెడ్డి మరణం బాధాకరం

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్థివ దేహానికి శనివారం సిపిఐ నాయకులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దామోదర్ రెడ్డి మరణం బాధాకరమన్నారు. ఆయనతోపాటు నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి ఉన్నారు.

## రాజకీయ దురంధరుడుని కోల్పోవడం దురదృష్టకరం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన రాజకీయ దురంధరుడు టైగర్ దామోదర్ రెడ్డినీ కోల్పోవడం దురదృష్టకరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నల్లగొండ ఎంపీ కుం దూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల శామ్యూల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్,వేనేపల్లి పాండు,కామాల హరీష్,ఇంద్రపల్లి వెంకట్ తో కలిసి ఆయన నివాళులర్పించి,సంతాపాన్ని వ్యక్తం చేశారు.



**ప్రజాపక్షం/దేవరకొండ :** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతిక కాయానికి శనివారం పూలమాలవేసి నివాళులర్పించిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రిగా, కాంగ్రెస్ పార్టీ సినియర్ నేతగా నల్గొండ రాజకీయాలలో కీలక పాత్ర పోషించారని ఆయన మృతి బాధాకరం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూభూతి తెలిపారు. అనంతరం రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ బాలునాయక్‌తో పాటు దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## నూతన రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని వినతి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో గల జ్యోతినగర్ వద్ద నూతన రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని శనివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేషన్‌షాపుకు వెళ్లాలంటే మూడు కిలో మీటర్ల వరకు నడిచి వెళ్ళాల్సి వస్తుందని వికలాంగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి తమ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కూర శంకర్, నాయకులు బూర్గుల రాంబాబు, వికలాంగుల సంఘం అధ్యక్షులు కోనేటి రవి, కార్యదర్శి బింగి రవి, వేముల సత్తయ్య, నూకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రతి శనివారం అన్నవితరణ



**ప్రజాపక్షం/మునగాల :** దేవాలయ నూతన కమిటి ఏర్పడిన తర్వాత ప్రతి శనివారం ఆలయంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దేవాలయ చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా అన్నవితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్న వితరణకు సహకరించడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. కమిటి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## కాటేపల్లి కాంగ్రెస్ ఎంపిటిసి అభ్యర్థిగా మదార్ గౌడ్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి, నాంచారిపేట, కదిరేణిగూడెం గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థిగా ప్రస్తుత ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మదార్ గౌడ్ ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి, గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు ఎమ్మే కృష్ణ పాల్గొన్నారు.



# రాచరిక పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాచరికపు పాలన అంతం చేసి ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టాలని అందుకు వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించకుండా నిజమైన అభ్యర్థులకే పట్టం కట్టాలని మట్టి మనిషి, వేనేపల్లి పాండురంగారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మిర్యాలగూడలోని ఆలగడపలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి అకాల మరణం చెందితే వారి వారసులకు టికెట్ ఇచ్చి గెలిపించడం న్యాయం కాదన్నారు. ఆనాటి టంగుటూరి అంజయ్య నుండి నేటి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరకు వారసత్వ రాజకీయాల వలన ప్రజాస్వామ్యం చతికిల పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడేందుకు త్వరలో రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నుండే మొదలు కావాలని అందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజాపాలనలో ఈ మార్పు తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు.

# తప్పుడు కథనాలను ఖండించిన అభిషేక్ నాయక్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తనపై ఒక పత్రికలో వచ్చినటువంటి వార్తా కథనాలను పూర్తిగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ యువ నాయకుడు అభిషేక్ నాయక్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై శనివారం వచ్చినటువంటి వార్తా కథనాలు పూర్తిగా అవాస్తవం అని అన్నారు. తాను ఎలాంటి వడ్డీ వ్యాపారం నిర్వహించలేదని అన్నారు. ఎవరైన వ్యక్తిగతంగా తాను అధిక వడ్డీకి ఆశచూపి డబ్బులు తీసుకున్నానని ఫిర్యాదు చేస్తే కథనాలు రాయాలని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో తనపై అసత్య వార్తలు రాయడం సమంజసం కాదని అన్నారు. ఈ విషయంపై తాను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని అన్నారు. పోలీసులు విచారణ చేసి నిజానిజాలు తెల్చిన తర్వాత తాను తప్పు చేస్తే చర్య తీసుకోవాలని, తాను తప్పు చేయకపోతే అసత్య వార్తలు వ్రాసిన వారిపై చర్య తీసుకోవాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ పత్రికా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ దీప్‌లాల్ నాయక్, పెద్దిశెట్టి సత్యం, తోటపల్లి శ్రీను, బోడ యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విషయాలకు పార్టీని వాడుకోవద్దు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** వ్యక్తిగత విషయాలకు పార్టీ పేరును వాడుకోవద్దని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్ శనివారం మండల కేంద్రంలోని పాల శీతలికరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఒక యువ నాయకుని వ్యక్తిగత విషయాలపై వచ్చిన వార్తా కథనాలతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వ్యాపారాలు వేరు, రాజకీయాలు వేరు అని అన్నారు. సొంత వ్యాపారాల కోసం పార్టీ సిద్దాంతం ప్రకారం పార్టీ పేరు చెప్పుకుంటే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారు ఎవరైన పార్టీలో ఉంటే అలాంటి వారిపై ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తిగత విషయాలతో పార్టీకి చెడ్డపేరు తెస్తే అవసరమైతే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ రమేష్‌నాయక్, తోటపల్లి శ్రీను, తోటపల్లి వెంకటేష్, బీమ్లానాయక్, రాజమోని యాదయ్య, కొర్ర కోటేష్, హరికృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉన్నది



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అందుకే ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండలో కనగల్ మండల జెడ్‌పిటిసి ఎంపిటిసి సర్పంచుల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని చేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు తప్పని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాలతో. ఎన్నికలు ప్రకటించినప్పటికీ ఎన్నికల వాయిదా పడాలని ఆలోచనలో కాంగ్రెస్ వారు ఉన్నారని తెలిపారు. అందుకే ఎన్నికల్లో కలిసికట్టుగా.పనిచేసి మన జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులను గెలిపించుకున్నట్లయితేవచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇది పెద్ద మార్పు కాబోతుందని తెలియజేశారు. కులాల ప్రస్తావన లేకుండా, బిఆర్ఎస్ పార్టీ పోటీచేసిన అన్ని జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను గెలుచుకొని, కెసిఆర్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. గతంలో కనగల్ మండలంలో.. 24 గ్రామపంచాయతీలు తొమ్మిది ఎంపిటిసి స్థానాలను గెలుచుకొని, ఎంపీపీ స్థానాన్ని జెడ్పిటిసి స్థానాన్ని కూడా కైవసం చేసుకున్నామని తిరిగి అదే స్ఫూర్తితో పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన వారి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, సీనియర్ నాయకులు గోన రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య,రామగిరి శ్రీధర్ రావు, తదితరులు ఉన్నారు.



## ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని మాజీ శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో విజయం సాదించాలని కోరారు. గ్రామ స్థాయి నుండి నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మాజీ జిల్లా గ్రంథలయం చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జనగాం పాండు, జిల్లా నాయకులు పుట్ట వీరేష్, ర్యాకల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

## మూడు నెలల నుండి జీతాలు రాక పస్తులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గత మూడు నెలల నుండి జీతాలు రాక పస్తులు ఉంటున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్ గౌడ్ అన్నారు. భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్‌కి ఫీల్డ్ అసిస్టెంట్ మండల కమిటీ తరఫున వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లకు అతి పెద్ద పండుగ అయిన దసరాకు జీతాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సరైన సమయంలో వేతనాలు అందేలా చూడాలని ఎంపీడీవోని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు పల్లెపాటి రామస్వామి, పల్లెల కుమార్, నలమాస బలరాం, బోలేపల్లి నరసింహ, కౌసల్య, లక్ష్మి, వేణు, రమేష్, జక్కాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి ఊరేగింపు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అమ్మవార్ల ఊరేగింపు మండల పురవీధుల గుండా శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. కోలాటనృత్యాలు, డప్పుచప్పులతో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. దుర్గానగర్‌లో శుక్రవారం తీసిని లక్కీ డ్రాలో హైదరాబాద్‌కు చెందిన చిట్టేడి సునిత జనార్ధన్‌రెడ్డి దంపతులకు 11 కేజీల లడ్డు ప్రసాదంతో పాటు తులం బంగారం వరించింది. అమ్మవారి కలశంతో పాటు 10 తులాల వెండి మన ఊరి హోటల్ వస్కుల లక్ష్మణ్ కుమారుడు గౌతమ్ గెలుచుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జెడ్‌పిటిసి,ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత తిరిగి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అం దు వల్ల జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం ఫిర్యాదులను సమర్పించే నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలి



**-శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై కపాస్ కిసాన్ యాప్ శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2.60 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు మూడు నుంచి నాలుగు నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు తూర్పారా పట్టిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన యంత్రాలను అందుబాటులో పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఏఈవో సర్టిపై చేయాలన్నారు. ధాన్యం కోతలు క్రమ పద్ధతిలో జరిగేలా చూడాలన్నారు. హార్వెస్టర్ల పనితీరు సరిగ్గా ఉండేలా ఏఈవోలు పర్యవేక్షించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో అవసరమైన గన్ని సంచులు వారికి కేటాయించిన మిల్లుల నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. రైతులకు గన్ని సంచులు ముందే ఇచ్చే పద్ధతి మారాలన్నారు. జిల్లాలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని ప్రతి సెంటర్ వద్ద గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు , తేమ యంత్రాలు అందుబాటులో పెట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు సులభతరం చేసే కపాస్ కిసాన్ యాప్పై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో పత్తి ధర పడిపోతున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర చెల్లించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. నాణ్యమైన పత్తి పంట (8శాతం తేమ) క్వింటాల్ రూ. 8110 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర తగ్గుతుందని దీనిపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. పత్తి రైతులు మార్కెట్కు వచ్చి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునేవిధంగా కపాస్ కిసాన్ యాప్లో సౌకర్యం కల్పించామన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెం. 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యల గురించి తెలుసుకుని వాటి పరిష్కారానికి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డిఎం శ్రీలత, సంబంధిత అధికారులు, ఏడిఏలు, ఏవోలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**-రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్ను ప్రారంభించిన డిఎంఅండ్హెచ్వో**






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని డిఎంఅండ్హెచ్వో డాక్టర్ బి. కళావతిబాయి తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్ను డిఎంఅండ్హెచ్వో డాక్టర్ బి. కళావతి బాయి ప్రారంభించారు. బ్లడ్ సెంటర్లో మిషనరీలు, ఇతర పరికరాలను పరిశీలించి నిర్వాహకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రమాదాల బారీనపడిన వారికి రక్తం అవసరమయ్యేదని ఇప్పుడు వారితో పాటు తలసేమియా చిన్నారులకు రక్తం నిరంతరం అందించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రక్తదాన ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు. ఒక వ్యక్తి చేసిన రక్తదానంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. వలీవ్ క్రిప్టో సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ జి. బారవి, జి. సుజాత, ఐఎంఎ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ రెహనాబేగం, డాక్టర్ కోటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు గొంగూర వెంకటేశ్వరరావు లు పలు విభాగాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మి దీప, సంకల్ప సంస్థ సంయుక్త కార్యదర్శి కస్తూరి, ఉపాధ్యక్షురాలు పి. పావని, కోశాధికారి పి. రవిచందర్, పి. ఉదయ్ భాస్కర్, అనిత, గోవర్ధన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేనా.. ఆగేనా..?




**8న హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ**

**ప్రజాపక్షం/వైరా:** ఈ నెల8వ తేదీన తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ కోసం 42% బిసి రిజర్వేషన్ అమలుపరుస్తూ రిజర్వేషన్ల ప్రకారం పంచాయతీలను కేటాయించడం జరిగింది. అయితే ఈ నెల8వరకు ఎలాంటి ఎన్నికలు జరపవద్దని కోర్టు చెప్పిన నేపద్యంలో 8వ తారీఖు ఎలాంటి తీర్పు వస్తుందో అనే దానిపై గ్రామాల్లో భారీగా చర్చ కొనసాగుతుంది. ఎక్కడ నలుగురు కలిసిన ఎన్నికలు జరుగుతాయా జరగవా రిజర్వేషన్ ఉంటాయా మారుతాయి అనే దానిపైనే చర్చ కొనసాగుతుంది. అయితే ఇప్పటికే రిజర్వేషన్లు స్థానాలు ఎక్కడ ఏమిటి అని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి ప్రారంభమైంది. అయితే ఈ సందడి కొనసాగిద్దాం లేదా అనేది కూడా పోటీ చేసే అభ్యర్థుల్లో అలజడి కూడా ప్రారంభమైందని చెప్పవచ్చును. ఇప్పటికే ఎవరు పోటీలో నిలబడాలనుకుంటున్నారు. వారు గ్రామాల్లో మీటింగ్లు ఏర్పాటు చేసుకొని గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే రిజర్వేషన్లు స్థానాలు ఎక్కడ ఏమిటి అని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి ప్రారంభమైంది. అయితే ఈ సందడి కొనసాగిద్దాం లేదా అనేది కూడా పోటీ చేసే అభ్యర్థుల్లో అలజడి కూడా ప్రారంభమైందని చెప్పవచ్చును. ఇప్పటికే ఎవరు పోటీలో నిలబడాలనకుంటున్నారు. వారు గ్రామాల్లో మీటింగ్లు ఏర్పాటు చేసుకొని గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచిస్తున్నారు. అయితే ఈ క్రమంలోనే ఆశావాహుల్లో కూడా ఒక భయం నెలకొందని చెప్పవచ్చును. ఇప్పటి నుంచే ఖర్చు ప్రారంభమవుతున్న నేపద్యంలో రేపు కోర్టు తీర్పు అనుకూలంగా ఉంటుందా అనుకూలంగా ఉండదా అనే దానిపై కూడా ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే ప్రారంభమైందనే చెప్పవచ్చును. గ్రూపు సమావేశాలు పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి ఈ నెల8వ తారీఖున కోర్టు ఇచ్చే తీర్పుపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# ప్రధాని మోదీ చేతుల మీదుగా పల్లవికి అవార్డు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఖమ్మంజిల్లా రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాళ్లూరి పల్లవి అనే యువతి అవార్డు అందుకుంది. దీనిని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్లో శనివారం ప్రధానోత్సవం చేశారు. ఇది పిఎంసేతు పథకంలో ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్) విభాగంలో అత్యుత్తమ నైపుణ్యం కనబరించినందుకు గాను లభించింది. ఈ సందర్భంగా యువతి తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత, గ్రామస్థులు, ఆనందం వ్యక్తం చేశారు.

# సిసి కెమెరాలు ప్రారంభించిన ఎస్ఐ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్పలమడక గ్రామంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను శనివారం వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్కుమార్, లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ భూమేష్, పారుపల్లి కృష్ణారావు, ఆకుల ప్రసాద్, పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి : లింగాల



**ప్రజాపక్షం/ మధిర :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలని మాజీ జెడ్పిచైర్మన్, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్రాజు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకత్వం ఎన్నికలకు సిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించాలని, గ్రామస్థాయిలో బిఆర్ఎస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని, స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



**ప్రజాపక్షం/ మధిర :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని పలువురు దాతలు అన్నారు. శనివారం అన్నగోవిందం కార్యక్రమంలో భాగంగా స్థానిక వర్తక సంఘంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు దాతల సహకారంతో అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిశనివారం అన్నదాన కార్యక్రమాన్ని సహకరిస్తున్న దాతలను అభినందించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దాతలు కాలం వీరభద్రరావు, కపిలవాయి జగన్మోహన్రరావు, వెచ్చా శ్రీనివాసారవు వేముల ఆంజనేయులు, కొల్లా శ్రీనివాస్రెడ్డి, భవిరిశెట్టి సాంబశివరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారావుకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా వ్యవసాయ మార్కెట్గా బాధ్యతలు చేపట్టిన బోళ్ళ గంగారావును తెలంగాణ రాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యం తనయుడు వరుణ్, ఆయన మిత్రులు శనివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మర్యాదపూర్వక కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి గంగారావును ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ కమిటీ మెంబర్ ఐవి.నాగేశ్వరరావును సన్మానించారు. ఈ సందర్భంగా నాయుడు వరుణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మంచి కార్యకర్తగా గంగారావు పనిచేసి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగారని, పార్టీ గంగారావు పనితనాన్ని గుర్తించి ఆయనకు పదవిని ఇవ్వడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్కుమార్, కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, యండ్రపూడి శంకర్, మిట్టపల్లి విజయ్, కొల్లా రాంబాబు, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, సముద్రాల మురళి, నంబూరి ప్రసాద్, మాలే తేజ, దారా కృష్ణ, వజినేపల్లి రవి, గజ్జల భాస్కర్, చల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సత్తా చాటుదాం

**- బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి**
**- నేడు ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతీ స్థానంలో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో జరిగిన లక్ష్మీ దేవి పల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాషా ముఖ్యాతిధిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థులకు గెలుపు బాట వేస్తాయని చెప్పారు. ఎన్నికల్లో సమన్వయంలో వచ్చిపోయే రాజకీయ నాయకులకు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్ని వర్గాల ప్రజలసమ్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదే అని, ఈ ఎంపికలో ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వరాదన్నారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సైరన న్యాయం జరుగుతుందని చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతానికి నేటి ఆదివారం ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రథం చేయాలని సూచించారు. ఈ సమావేశానిగి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, భూక్యా ధస్రు మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు,జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మీ , జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికల సమరానికి సన్నద్ధం కావాలి

**- సిపిఐ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కల్లూరి**




**ప్రజాపక్షం/చర్ల :** స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలు అత్యధికంగా గెలవడమే లక్ష్యంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు నానిపల్లి భద్రం అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సిపిఐ శ్రేణులు ఎంపిటి, సర్పంచ్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని,పార్టీ బలం ఉన్న స్థానాల్లో సిపిఐ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. పోటీ చేసేందుకు ఆసక్తితో ఉన్న వారిని పార్టీ నిర్ణయం మేరకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, సీనియర్ నాయకులు నూపా తిరుపతి రావు, మాజీ ఎంపిటిసి పాలంచ రామారావు, మండల సహాయ కార్యదర్శి చల్లా లక్ష్మీనారాయణ, కోటి ముత్యాలరావు, మండల కార్యవర్గ సభ్యులు పాలెం సత్యనారాయణ, కల్లూరి సీతారాములు, మోట్ల రాజు, కోటిరెక్కల రాజారావు, మడకం నానాజీ, కటకం నాగేశ్వరరావు, మాజీ ఎంపిటీసీ పోడియం ఆదిలక్ష్మీ, దబ్బా శంకర్, నూపా కన్నారావు, మల్లన్న, నాగేశ్వరరావు, ఎస్కే జాకీర్, రాము, ఖాజా,గుండి సమ్మయ్య, దబ్బా నాగేశ్వరరావు, నూపో మోతీరు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మళ్లీ కాంగ్రెస్ సత్తా చాటుదాం : పొదెం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మళ్లీ సత్తా చాటుదామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. శవివారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ప్రత్యేక సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు తమ దరఖాస్తులను అందించాలని చెప్పారు. ప్రతీ జెడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపిచనున్నట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యుల సిఫార్సులు కూడా పరిగణలోనికి తీసుకుంటామన్నారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా పలువురి నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో నేడు అశ్వారావుపేట, ఇల్లెందులలో సమావేశం ఉంటుందని, సోమవారం ఉదయం పినపాక నియోజకవర్గం, మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో సమావేశాలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ముందుగా మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణంపై చింతిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మోతుకూరి ధర్మారావు, నాగసీతారాములు, టీపీసీసీ సభ్యులు బాలశౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల శ్రీనివాస్, కోనేరు చిన్న, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరరావు, జలీల్, మహ్మద్‌ఖాన్ చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావుతో పాటు పాల్గొన్నారు.

# ప్రతీ పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రతీ పంచాయతీ లో కాంగ్రెస్ జెండా ఎగరాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో భారీ మోజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకుల మధ్య అభిప్రాయబేదాలు ఉన్నప్పటీకీ కాంగ్రెస్ విజయం ఒక్కటే ఏజెండా కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం తదితర పథకాలతో ప్రజలకు అన్ని విధాలు గా ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అన్ని గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ తదితరులు మంగాపురంతండా లో



కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన తో సంబురాలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి గా భూక్యా గోబ్రియా, ఎంపీటీసీ అభ్యర్థిగా తేజావత్ విజయలను ఏకగ్రీవంగా అమోదించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, కోటేశ్వరరావు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, భూక్యా రాజా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


# నామినేషన్ కేంద్రాల వద్ద ఇబ్బందులు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నామినేషన్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ, ఎంపీఓ, ఐకేపీ, యంఈవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను శనివారం ఆమె పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులతో చర్చించారు. ఎలాంటి అటంకాలు లేకుండా నామినేషన్ జరగాలని ఆదేశించారు. అవసరమైన సిబ్బంది ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- 5 నెలలు నిండిన వారికి టిఫా స్కానింగ్ పై అవగాహన కల్పించాలి**
**- ఏజెన్సీ ఏడిఎం హెచ్ఓ డా.సైదులు**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆదివాసీ మారుమూల ప్రాంతాల్లో నివశించే గర్భిణీల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గర్భందాల్చిన ఐదు నెలల తర్వాత టిఫా స్కానింగ్ చేయించుకునేందుకు అవగాహన కల్పించాలని ఏజెన్సీ ఏడిఎం హెచ్ఓ డా. సైదులు అన్నారు. మోరంపల్లి బంజర్ పిహెచ్‌సీని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. పిహెచ్‌సికి వచ్చే రోగులు, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లో అధికంగా మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, ఆయా పిహెచ్‌సిల సిబ్బంది విధులకు సక్రమంగా నిర్వహించాలన్నారు. పిహెచ్‌సిల పరిధిలో గర్భిణీల నమోదును పెంచాలని, ప్రసవం కోసం వచ్చే గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సాధారణ ప్రసవం జరిగేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని జ్వరాల వల్ల మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు పడాలన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.లక్ష్మీ సాహితి, పాయం శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఇడి పేలి మహిళా మావోయిస్టుకు తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** పోలీసులే లక్ష్యంగా చేసుకుని అమర్చుతున్న ఐఇడి బాంబు పేలి మహిళా మావోయిస్టు కాలికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో చోటు చేసుకుం. వివరాల ప్రకారం, బీజాపూర్ జిల్లాలోని బడేపార అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన కొందరు సభ్యులు పోలీసులను హతమార్చేందుకు ఐఇడి బాంబును అమర్చుతున్నారు. ఈ క్రమంలో ఆ బాంబు ప్రమాదవశాత్తు పేలడంతో గుజ్జా సోధి అనే మహిళా మావోయిస్టు కాలికి తీవ్ర గాయమైంది. గాయపడ్డ మహిళా మావోయిస్టును అక్కడే అడవిలో వదిలేసి మగతా సభ్యులు పారిపోయారు. గ్రామస్తుల నుండి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆదీనంలోనికి తీసుకుని ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. కాగా గాయపడ్డ సోధీ గత ఏడు సంవత్సరాలుగా మద్దేడ్ ఏరియా కమిటీలో ఏసిఎం కన్నా బుచ్నాతో పార్టీలో చురుకుగా పనిచేస్తోంది.

# మాజీ మంత్రి అంత్యక్రియల్లో పాల్గొన్న మడత



**ప్రజాపక్షం/ఇల్లందు :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అత్యక్రియల్లో ఇల్లందుకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. దామోదర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం తుంగతుర్తిలోని వ్యవసాయ క్షేత్రంలో అధికార లాంఛనాలతో జరిగింది. తమ రాజకీయ గురువు దామోదర్ రెడ్డి అంత్య క్రియలకు హాజరైన మడత భౌతికఖాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మడత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ సీనియర్ నేతను కోల్పోయిందని, చాలా బాధాకరం అన్నారు. రాజకీయాల్లో నిజాయితీ గల నాయకునిగా పేరున్న దామోదర్ రెడ్డి అను నిత్యం పేదల అభ్యున్నతికి పాటుపడే వారని, అనేకమంది శిష్యును తయారు చేసిన ఆయన అదే పద్ధతిలో రాజకీయాలు చేయాలని నేర్పించారని చెప్పారు. తన రాజకీయ గురువును కోల్పోవడం చాలా బాధగా ఉందని, కుటుంబానికి సంతాపాన్ని, సానుభూతి ప్రకటతిస్తున్నట్లు చెప్పారు.

# గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ల జీతాలు చెల్లించాలి



**-సబ్ కలెక్టర్‌కు ఏఐటియుసి వినతి**
**-ఐదు నెలలైనా జీతాలు చెల్లించకపోతే ఎలా..?**
**-ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు**

**ప్రజాపక్షం/కల్లూరుః** పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ల జీతాలను చెల్లించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో కల్లూరు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో చెప్పాలని ఆయా ప్రశ్నించారు. కల్లూరు మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు లేనందున బడ్జెట్ వచ్చినా కానీ ఇంతవరకు పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేదన్నారు. ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు. కల్లూరు మండల పరిధిలోని పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, చిన్న కోరుకొండి, తెలగవరం, మర్లపాడు, లక్ష్మీ పురం, లింగాల, ఎర్రబోయినపల్లి తదితర గ్రామపంచాయతీలకు తక్షణమే స్పెషల్ ఆఫీసర్లను నియమించి కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనాలని చెల్లించాలన్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నా ఇంతవరకు కార్మికులకు జీతాలు చెల్లించలేదన్నారు. వాస్తవానికి కల్లూరు మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసిన రోజునే గ్రామపంచాయతీ నుండి కార్మికులను మున్సిపాలిటీలోకి సరెండర్, పన్నులు కూడా మున్సిపాలిటీ గానే వసూలు చేశారని కానీ కార్మికుల జీతాలు మాత్రం చెల్లించకపోవడం ఏమిటని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతాన్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కు విన్నవించారు. హిందువుల పెద్ద పండుగ అయిన దసరా పండుగకు జీతాలు ఇవ్వలేదని త్వరలో వచ్చే దీపావళి పండుగ కైనా జీతాలు వేయాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, జానుపాటి మల్లేష్, బానోతు రమేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, ఎస్.డి వజీర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ‘స్థానిక’ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



**అదనపు కలెక్టర్ శ్రీజ**

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడంతో తిరుమలాయపాలెం మండలంలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న జరగనున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, నామినేషన్ ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేపట్టాలని ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్‌కు సూచించారు. జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు వస్తే వాళ్లకు అన్ని విధాలుగా సహకరించాలని పత్రాల్లో పొందుపరిచే వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి తప్పిదాలు ఉంటే ప్రత్యేక అధికారితో పరిశీలించి సరిచేసుకుని నామినేషన్ దాఖల చేసేందుకు సహకరించాలని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణలో మండల స్థాయి అధికారులంతా భాగస్వామ్యులు చేస్తూ ఎలాంటి చిన్న పొరపాటు జరగకుండా ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శారద, సీనియర్ అసిస్టెంట్ మీరా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులే ముద్దు.. స్థానికేతరులు వద్దు



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** మండల పరిదిలోని రేజర్ల గ్రామ శివార్లలో గల సుశీ క్యాంపు వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానికులే ముద్దు, స్థానికేతరులు వద్దు.. నినాదంతో శనివారం ఆందోళన నిర్వహించి, సెకండ్ షిఫ్ట్ కి వెళ్తున్న ఉద్యోగులను అడ్డుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణపురపు శ్రీనివాస్ మాట్లాడుతూ సుశీ క్యాంపు నందు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా జార్ఖండ్, బీహార్, మహారాష్ట్ర తదితర ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇస్తూ స్థానికులకి మొండి చెయ్యి చూపుతున్నారని మండిపడ్డారు. సింగరేణి వస్తే తమ బతుకులు బాగుపడతాయని భూములను త్యాగం చేశారని, కాని సింగరేణి వచ్చిన అనంతరం బాగుపడటం మాట అట్టుంచితే ఆగమవుతున్నాయన్నారు. సుశీ క్యాంపు ప్రాజెక్ట్ మేనేజర్ కొమరయ్యతో మాట్లాడి స్థానిక, స్థానికేతురుల సమాచారాన్ని అడిగి తీసుకున్నారు. వారం రోజులలో స్థానికులు ఎంతమంది ఉన్నారు పక్కాగా సమాచారం కావాలన్నారు. క్యాంపులో ఉద్యోగం చేస్తున్నటువంటి జార్ఖండ్, బీహార్ తదితర రాష్ట్రాల నుండి ఈ క్యాంపులో పనిచేస్తున్న వారిని తక్షణమే పంపించాలని, లేని పక్షంలో ఎన్నికల కోడ్ అనంతరం సుశీ క్యాంప్ యొక్క కార్యకలాపాలను పూర్తి గా నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుస్సా వెంకటేశ్వర్లు, ఖలీల్, షరీఫ్, కరుణ తేజ, అలవాల కరుణాకర్, సాయి శ్రీనివాస్, తెలగారపు అప్పారావు, ఫక్రుద్దీన్, కొండలు, బలుసుపాటి అప్పారావు, నారాయణవరపు రామకృష్ణ, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, మారగాని చెన్నారావు, మల్లెల గాంధీ, కొప్పుల రాఘవులు, పంతంగి మురళి, వాకా నాగరాజు, వాకా వెంకటేశ్వరరావు, చిటికెలా గోపిరాజు, పంతంగి వెంకటేశ్వరరావు, దేవల రవి, సత్తిబాబు, రాము, రేజర్ల గ్రామస్తులు,బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌లకు ఆయుధపూజ

**ప్రజాపక్షం/పెనుబల్లిః** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గర్భిణీ లకు పిలిస్తే పలికి ప్రాణాపాయ సమయంలో కాపాడే అంబులెన్స్ వాహనాలకు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని 108, ఇతర అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, టెక్నీషియన్స్ విజయ దశమి దసరా పండుగ సందర్భంగా అంబులెన్సు వాహనాలకు ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ ఆయుధ పూజను ప్రారంభించి 108, 104, వాహనాల టెక్నీషియన్స్, డ్రైవర్లకు, సిబ్బందికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ స్రవంతి, కుటుంబరావు, షేక్ పాషా, రామకృష్ణ, సైదా, బన్నే రమేష్, జెజ్జరపు రమేష్, మహేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు



**ప్రజాపక్షం/చింతకాని :** త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లన్నీ అధికారులు పూర్తి చేస్తున్నారు. మండలపరిషత్తు కార్యాలయంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సామాగ్రిని శనివారం అధికారులు సిద్ధం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, మండలపరిషత్ సిబ్బంది ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక కవర్లను బూత్‌ల వారీగా సిద్ధం చేశారు. మండల వ్యాప్తంగా 14 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి 86 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిని నాలుగు జోన్లుగా, 13 రూట్లుగా విభజించినట్లు ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉన్నట్లు ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ సూపరెండెంట్ జానీమియా, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రంగమ్మ కుటుంబానికి సంతాపం

**ప్రజాపక్షం/చింతకాని :** మండల పరిధిలోని మత్కేపల్లికి చెందిన నర్సింశెట్టి రంగమ్మ ఇటీవల మరణించారు. భాదిత కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందినీ శనివారం పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, డైరక్టర్లు నర్సింశెట్టి శ్రీనివాసరావు, బందెల నాగార్జున నాయకులు కూరపాటి కిషోర్, నెల్లూరి కోటేశ్వరరావు, పెంట్లాయ పుల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద తట్టుకునేందుకు సోలార్ పెన్సిల్



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని తెలంగాణ గురుకుల కళాశాలలో కోతులు బెడతను తట్టుకునేందుకు విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారం, ప్రముఖుల ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ చేపట్టి కోతులు నివారణకు సోలార్ పెన్షన్ ఏర్పాటుకు సేకరించిన విరాళాలతో శనివారం కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. దీని ఏర్పాటుకు అంచనా రూ. 4 లక్షలు వ్యయంతో సమకూర్చుకొని ప్రారంభించినట్లు తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు కొలికపోగు శ్రీనివాసరావు, కార్యదర్శి పరిగడుపు బాబురావు, జంగం జయరాజు, మరసకట్ల కిషోర్, మెరుగుశ్రీనివాసరావు, ప్రకాష్ కిరణ్ ల ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్టు తల్లిదండ్రుల కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, సిబ్బంది పాల్గొన్నారు.

# నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, ఎలమర్తి కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చలువాది నగేష్, అనుమోలు శ్రీను, పసుమర్తి రామకృష్ణారావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ముత్యాలమ్మ ఆలయానికి రూ.25 వేలు విరాళం



**ప్రజాపక్షం/పెనుబల్లిః** పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి పెనుబల్లి గ్రామానికి చెందిన బొర్రా నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, అల్లుడు, కుమార్తె, ఇరువూరి రాఘవేంద్ర, సాయి నవ్య శ్రీ దంపతులు ఆలయంలో భోజనం చేసేందుకు అవసరమైన టేబుళ్ళ కోసం రూ. 25,116/ విరాళంగా ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానిక' సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి





**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి**
**-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/వైరా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం రైతు రుణ మాఫి మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ రైతులకు రైతుబంధు, వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. జెడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థుల ఎంపికపై ముగ్గురు వ్యక్తుల పేర్లు పిసిసి కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. పిసిసి ఇచ్చిన ఆదేశాలు మేరకు టికెట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాసిరకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..!

**-హడావుడిగా ఇళ్ల నిర్మాణాలు**
**-నిరంతరం పర్యవేక్షణలో ఉండని అధికారులు**
**-కనీసం అవగాహన లేని మేస్త్రీలతో కట్టడాలు**
**-నాణ్యత లేని (బ్రిక్స్) ఇటుకలు వాడుతున్న వైనం**





**ప్రజాపక్షం/కరకగూడెం:** పేద, మధ్యతరగతి ప్రజానీకానికి ఇంటి నిర్మాణం అనేది ఒక కల. ఆ కలను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంతో ఇల్లు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. కానీ సరైన పర్యవేక్షణలో ఆ ఇంటి నిర్మాణం జరగడం లేదు అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి వాడే మెటీరియల్ నాసిరకమైనవి వాడుతున్నారట. గత ప్రభుత్వం లోనూ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సైతం నాసిరకంగా నిర్మించడంతో ఇల్లు కురవడం, పగుళ్లు రావడం వంటివి జరిగాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలోనూ నాసికరమైన బ్రిక్స్(ఇటుక), రాడ్డు, సిమెంట్ వాడుతుండటంతో ఇందిరమ్మ ఇల్లు భద్రమేనా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నాణ్యత ప్రమా ణాలతో ఇల్లు నిర్మాణం జరిగే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### త్వరగా త్వరగా.. అంటూ ఇంటి నిర్మాణం...

జీవితంలో ఒక్కసారే కట్టుకునే ఇంటి నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో నిర్మించాల్సి ఉంటుంది కానీ త్వరగా కట్టాలి త్వరగా కట్టాలి అంటూ ఇక అధికారుల హడావుడితో పాటు మేస్త్రీల హంగామా... కనీస అవగాహన లేని మేస్త్రీలతో ఇంటి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీంతో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు వదిలి నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పాలి. ఇదే విధంగా నిర్మా ణాలు పూర్తి చేస్తే ఇందిరమ్మ ఇంట్లో అనేక లోటు పాట్లు తప్ప కుండా చూడాల్సి వస్తుందని పలు వురు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు.

### నాణ్యత లేని బ్రిక్ తో కట్టడాలు....

ఇందిరమ్మ గృహం ఏ విధంగా నైనా పూర్తి చేయాలని హడావుడితో లోకల్‌గా లభించే నాణ్యతలేని బ్రిక్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇల్లు అందరూ ఒకే సారి మొదలు పెట్టడంతో నాణ్యత ప్రమాణాలతో కూడిన ఇటుక దగ్గర ప్రాంతంలో లేకపోవడంతో లోకల్‌గా ఉన్న సిమెంట్ బ్రిక్స్‌ను ఒక్కరోజు పోసిన బ్రిక్స్ ఆరకుండానే వాడుతుండ టంతో ఇంటి నిర్మాణంలో అనేక తప్పిదాలు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పక తప్పదు. ఈ నాణ్యత ప్రమాణాలు పరిశీలించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని చెప్పాలి.

### అవగాహన లేని నిర్వాహకులకు ఇంటి నిర్మాణాలు అప్పగింత...

ఇంటి నిర్మాణంలో ఎంతో కొంత అనుభవం నిర్వాహకులకు అప్పగిస్తే ఇంటి నిర్మాణాలు సజావుగా సాగుతాయి. కొందరు అత్యాశకు పోయి ఇంటి నిర్మాణాలను ఎటువంటి అవగాహన లేని వారికి అప్పజెప్పడంతో అనేక లోటు పాట్లు వాటిలే ప్రమాదం ఉందనే చెప్పాలి. ఎంతో అనుభవం ఉన్న మేస్త్రీలు సైతం అనేక చోట్ల పనులు ఒప్పుకొని హడావుడిగా పనులు ముందుకు సాగిస్తుండటంతో పలు తప్పిదాలు జరగకుండా కల కాలం ఇంటి నిర్మాణం పటిష్టంగా ఉండే విధంగా వినియోగదారులు తగు చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులు సైతం వారికి అవ గాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

### హౌసింగ్ ఎఇ వనిత వివరణ ఇలా...

ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన మెటీరియల్ వాడాలని అవగాహన కల్పిస్తున్నాయని హౌసింగ్ ఏఈ వనితని, అదే విధంగా కాంట్రాక్టర్లను సైతం విధి విధానాలు తెలుసుకుందామని ఫోన్ చేయగా ఏఈ నాకు అటువంటి సంబంధం లేదు అని వివరించారు. మాకు అధికారులు అటువంటి సంబంధించిన విషయాలు మాకు చెప్పలేదని చెప్పారు. దీనిపై నాకు ఎటువంటి అవగాహన లేదని కూడా చెప్పారు. అవగాహన లేని ఏఈ వల్ల ఇందిరమ్మ ఇల్లుల కట్టించుకునే పేద ప్రజలు అవగాహన లేక నాణ్యతలేని ఇటుకలతో అనుభవం లేని తాపీ మేస్త్రీలతో కట్టించుకున్న ఏ ఈ ఇందిరమ్మ ఇల్లు సంబంధించిన అధికారులు పట్టించుకోవడంలేదని, ఆరోపణలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ళే వందేళ్ళ కలగా మారుతున్న పేద ప్రజలకు ఏఈలు అవగాహన కల్పించట్లేదు. ఏఈ నాకు ఎటువంటి సంబంధం లేదని చెప్తున్నారు. పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



సాయం సంధ్య వేళలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అరుణ వర్ణంలో దర్శనమిచ్చింది. ఒకవైపు అందంగా పరిగెడుతున్న కృష్ణమ్మ అందాలకు అరుణ వర్ణం తోడవడంతో ఈ అద్భుత సుందర దృశ్యాన్ని చూసి పర్యాటకులు ఆనందంలో మునిగితే తేలారు.ఈ సుందర దృశ్యాన్ని ప్రజాపక్షం రవీంద్ర భూపతి కెమెరాలో బంధించారు.



## అమ్మవారి చీరలను దక్కించుకున్న భక్తులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ శ్రీ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన చీరల వేలం పాటలో గ్రామస్థుడు గోగికర్ శ్రీనివాస్ స్రవంతి దంపతులు అమ్మవారి చీరను దక్కించుకున్నారు. అమ్మవారి చీర తమకు దక్కడం తమఅదృష్టమన్నారు. కాగా శనివారం మధ్యాహ్నం దుర్గామాత నిమజ్జనం శోభాయాత్రను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జనం శోభాయాత్రలో ఎమ్మెల్యే పిఆర్వో ఆదిమూలం సురేష్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**ప్రజాపక్షం/మోతె :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కర్రు కాల్చి వాత పెట్టాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త సమస్యలు పాల్గొన్నారు. అమలుగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి కూర్చొని పాలన మీద దృష్టి పెట్టకుండా కెసిఆర్ కుటుంబాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. గ్రామాలలో ఎక్కడికక్కడే మురుగు కాలువలు చెత్తాచెదారం కనీసం ట్రాక్టర్లలో డిజిల్ పోసే స్తోమత లేకుండా ఈ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని వివరించి మన పార్టీ తరపున నిలబడే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, మాజీ ఎంపిపి ఝూన్సీ శంకర్ నాయక్, నాయకులు మద్ది మధుసూదన్‌రెడ్డి, నూకర శ్రీనివాసరెడ్డి, దేవుళ్ళ నాయక్, పోనుగోటి నర్సింహారావు పాల్గొన్నారు.

